6 అడుగుల కథానాయకుడితో అమ్మాయి వలపు -

-అను జీవితంలో మలుపు

రాజ్యలత

జన సమ్మర్ధంగా వున్న నారాయణ గూడా బస్సుస్టాపు దగ్గరికి దుమ్ము లేపుకుంటూ అప్పుడే వచ్చి ఆగింది సెక్రటేరియట్ బస్సు. జనం తొక్కిడికి తట్టుకోలేని వసంత దూరంగా నిలబడి టైము చూసుకుంది ఆతృతగా. 9-45 అయింది.

పావుగంటలో ఆఫీసు చేరకపోతే లేటు మార్కు. ఆపైన తోటి స్టెనోల హేళన.

ఏమి చెయ్యడానికి తోచక తనని తనే విసుక్కుంది.

తొందరగా బయలుదేరడం కుదరదు. అదీగాక ఏవో చిన్న చిన్న చికాకులు.

సూర్య భగవానుడు తనని మరి కాస్త ప్రేమగా చూస్తున్నాడు.

ముక్కు మొహం ఎర్రబడి పోతోంది. నుదుటిమీది చిన్న వెంట్రుకలు అదుపులో వుండకుండా తిరుగుబాటు చేస్తున్నాయి. ఎక్కువ మేకప్ లేకపోయినా కనీసం మొహానికి రాసుకున్న పౌడరైన యింకొక పావుగంట వరకూ వుంటుందన్న గ్యారంటీలేదు.

చీర నలుగుతుందన్న భయం మటుకులేదు. ఎందుకంటే అలా నిలబడి ప్రాణాలు వదలాల్సిందే కాని కూర్చోడానికి చోటేదీ?

ఆలోచిస్తున్న వసంతకి తననెవరో పరీక్షగా చూస్తున్నట్లు తన కళ్ళజత చెప్పింది.

ప్రతిరోజు యెంతోమంది ఒకరినొకరు చూసుకోవడం తటస్థిస్తున్న ఈ మహానగరంలో ఆ చూపు నామె లక్ష్యపెట్టలేదు.

ఇంతలో బస్సు రావడంతో గట్టి ప్రయత్నం చేసి అందులో కెక్కింది.

తన కంటే క్రితం చూపు తాలూకు వ్యక్తి యెక్కినట్లు గమనించింది. కాని అది తన మైండ్ రికార్డు చెయ్య లేదు.

తను నిలబడే వుంది బస్సు విమానంలా వెళ్ళిపోతే బాగుండుననిపిస్తోంది.

"మీరిక్కడ కూర్చోవచ్చు మిస్!" అన్నమాట విని తల త్రిప్పి చూసేసరికి నిలువుపెత్తు మనిషి కనిపించాడు. మనస్సులోనే థాంక్సు చెప్పుకునికూర్చుంది.

బస్సు వసంత గమ్యం చేరింది.

పదికి రెండు నిమిషాలుండనగా తన సీటులోకి చేరి గట్టిగా వూపిరి తీసుకుంది. యీ రోజుకి గండం తప్పింది కదా అని. పని మామూలే.

సాయంత్రం బస్సు కోసం నిలబడి ఆలోచిస్తూండగా ప్రొద్దుటి వ్యక్తి మళ్ళీ కనిపించాడు.

మనస్సులోనే నవ్వుకుంది - అతను ప్రొద్దుటి మాదిరిగానే నలగకుండా చెరగకుండా వున్నాడు.

తను - పొద్దున్నే అలసిపోయింది. ఇంక యిప్పుడు చెప్పనే అక్కర్లేదు. అందులో యింటికి వెళ్ళాక అమ్మ అనారోగ్యం తమ్ముళ్ళ అల్లరి - మరీ నీరసం తెప్పించాయి.

2

మరునాడు త్వరగా తెమిలివస్తోంది వసంత. చిన్ననాటి స్నేహితురాలు వనజ కన్పించింది.

"ఏమిటోయ్ హడావిడి? ఆఫీసు కేనా లేక మరేదైనా ఎపాయింట్‌మెంటా? వనజ ప్రశ్న.

"చాలమ్మా! ఆఫీసు పని చాలు. ఎపాయింట్‌మెంటు దాంతో పాటు డిసప్పాయింట్‌మెంట్లుకూడా ఎందుకు?" అంది వసంత.

"మరి ఆఫీసు టైము మార్చారా? తొమ్మిదింటికే లెఫ్ట్ రైట్ మొదలు పెట్టావేం?"

"బస్సులు దొరకక రోజూ లేటు మార్కే. ఆ గోలెందుకని త్వరగా బయలుదేరాను. ఇలాంటప్పుడు మనకి కారు స్నేహితులు దొరికితే బాగుణ్ణని పిస్తుంది కదూ!" కాస్త నిర్లిప్తంగా మాట్లాడింది వసంత.

"ఆడ స్నేహితులా? మగా?" చిలిపిగా అడిగింది వనజ.

"నీ కెప్పుడూ హాస్యమే. నన్నేడిపించే బుద్ధి దేవుడు నీకెందుకు పెట్టాడో."

"అడిగితే వెళ్ళ! చెబుతాదేమో! అయినా యింకెన్నాళ్ళేనీకీ అవస్థ. హాయిగా కారులో తిప్పేవాణ్ణికట్టుకో. ఇంక ఆఫీసు బస్సు అక్కర్లేదు. పైగా కారుంటుంది!" అంది వనజ.

"ఆ! నా బ్రతుక్కి కారున్నవాడు కూడాను. అసలు ఆఫీసుకెళ్ళనప్పుడు కారెందుకు? నీతెలివితక్కువనసీయమే" ఈసారి ఏడ్పించడం వసంతవంతైంది.

"ఏం! కారుకి ఆఫీసుకి ఏదైనా ముడిపుందా! అసలు కార్లు హాయిగా తిరగడానికే...." అంటూండగా.

"పద పద టైమవుతోంది." నడక వేగం హెచ్చించింది.

ఇద్దరూ బస్సు రాగానే యెక్కారు.

ముందుసీటులో నిన్నటి మనిషి పేపరు చదువుతూ కనిపించాడు.

వసంతకి నవ్వొచ్చింది. తనతోబాటు బస్సు త్వరగా వచ్చిందా-లేక నన తో మాట్లాడటంతో మామూలు ఆలస్యం అయిందా! తన నవ్వని సమాధానమా అన్నట్లు వెనక్కి తిరిగి చూసి వసంత గాభ పడింది. "ఎంత ధైర్యం ఈ మనిషికి" అనుకుంది. అయినా యిలాంటి విషయాలపై ఎక్కువ ఆసక్తిలేని వసంత తన మనస్సుని ముందుకి పోనివ్వలేదు.

ఆఫీసు పనిలో మునిగివున్న వసంత పేరుమీద రిజిష్టరు లెటరు వచ్చి దానితోటి ఆశంగు అందరూ చుట్టూచేరారు.

వసంతకి చెడ్డ చిరాకు వేసింది. అసలు వీళ్ళందరికీ ఎందుకింత ఆసక్తి? ఈ సంఘం ఇంకమారదు. అనుకుంది.

"ఎక్కడి నుండి లెటరు?" అంది విమల.

"ఆఫీసుకి నీకెప్పుడూ లెటర్సు రాలేదే?" అంది రేఖ.

"నా అనుమానం ప్రేమ లేఖేమోనని ..." అంది నిర్మల.

"కవరే! పెళ్ళికాని పిల్లకి. అందులో ఆఫీసుకి" అంటూ క్వొశ్చన్ మార్కు మొహం పెట్టింది పెద్దతరహా కామేశ్వరి.

పిళ్ళెవరికీ వసంత జవాబు చెప్ప లేదు. అసలు తనకే అర్థం కావడం లేదు, ఎవరు వ్రాసారో అన్న సంగతి. అయినా అక్కడ కవరు చించలేదు. ఇంటికొచ్చి చూసుకున్నాక అనుకుంది....

"వాళ్ళముందు చదవక పోవడం ఏంత మంచిపనైంది" అని.

3

వసంతగార్కి వ్రాయు శుభ లేఖార్థములు.

నేను మీకు అపరిచితుణ్ణే. కాని మీరు నాకు పరిచితులే. మిమ్మెంత కాలం ఏనాన్నో సార్లు చూశాను. మీలోని నిరుడంబరత, అమాయకత్వం, గంభీరతవంటి లక్షణాలే నన్ను ఆకట్టుకున్నాయి. మీతో పరిచయం పెంచుకోవాలని నా మనస్సు కోరుతుంది. మీరు దీనికి సుముఖులైన పక్షంలో నాకు జవాబు వ్రాయగలరని ఆశిస్తున్నాను.

సదా మీ శ్రేయస్సు కోరే
సంపత్ కుమార్

అసిస్టెంటు యింజనీర్,
సి. ఇ. ఆఫీసు
హైదరాబాద్.

వసంతలో సంఘర్షణ మొదలైంది. ఎవరితను? నన్నెక్కడ చూశాడు? అతను అంతగా ఆకర్షింపబడటానికి నాలో ఏముంది? అని అనేక విధాలుగా ఆలోచించింది.

అసలు ఇలాంటి పరిచయం అంతలో యువకుడితో చేసుకున్నందువల్ల ప్రయోజనం కంటే హాని ఎక్కువగా వుంది.

అనవసరంగా కష్టాలు కోరి తెచ్చుకున్నట్లవుతుంది.

అపరిచితుణ్ణి వ్రాసుకుంటూనే తెలప్పు వ్రాయమనడంలో అర్థమేముంది? అని వూరుకుంది.

"వసంతా" అని నాన్నగారు పిలిచారు.

అక్కడికి వెళ్ళేసరికి అమ్మ, తమ్ముళ్ళు నాన్నగారు అంతా తన వైపు చూశారు.

"చూడమ్మా! మన శ్రేయోభిలాషులు. మనకి చిన్నప్పటినుంచి తెలిసినవారు - అయిన రాఘవేంద్రరావుగారు వుత్తరం రాశారు". వసంత నిశ్శబ్దంగా వింటోంది.

"వారి రెండవ కుమారుడు ఈ మధ్యనే బి. ఎ. పట్టా పుచ్చుకున్నాడట. స్నేహం బలపడటానికి బంధుత్వం కలుపుకుందామంటున్నారు. మనమైనా ఎక్కువ అంతస్థుకు పోలేముకదా. నీకు మనస్సులో ఏవిధమైన సంకోచమున్నా మాకు చెప్పు.

నువ్వు మనస్ఫూర్తిగా అంగీకరిస్తేనే ఏదైనా జరుపుతాము" అంటున్న నాన్నగారి మాటలకు-

"నన్ను కాస్త ఆలోచించుకో నివ్వండి" అని సమాధాన మిచ్చింది.

"అలాగేనమ్మా" అన్నారు నాన్నగారు.

పడకమీదకు చేరిన వసంతకి ఆనాటి సంగతులు విచిత్రంగా వున్నాయి. ఉత్తరం రావడం, రాఘవేంద్రరావుగారి సంబంధం రెండూ ఒకేసారి వచ్చాయి.

చదువు పూర్తయిన వెంటనే తన వివాహ ప్రసక్తి వచ్చినప్పుడు తను గట్టిగా సమాధాన మిచ్చింది- తన కిప్పుడే వివాహం చేసుకోవాలనిలేదని.

కాని - ఉద్యోగంలోచేరి రెండు సంవత్సరాలు పనిచేసినాక మనస్సు మార్పుని కోరుతోంది. అలాగని -

పై రెండూ ఒకేసారి రావడం నచ్చలేదు.

అయినా ఏది ఎలా జరగాలో అలాగే జరుగుతుంది కాని మన చేతిలో యేముంది అని సరిపెట్టుకుంది.

4

మరో వారంరోజులు ఏ మార్పూ లేకుండా కాలం కదిలిపోయింది. మధ్యాహ్నం వసంత తన పనిలో మునిగి వుండగా ఆఫీసు ప్యూను తన కొక కవరందించి వెళ్ళిపోయాడు-

తన సెక్షను వాళ్ళందరూ ఒకసారి తలెత్తిచూసి మళ్ళీ వాళ్ళ పనులలోకి జారిపోయారు. వసంత అక్కడేకవరు చించింది.

వసంతగారూ,

నా లెటరంది వారమై వుంటుంది. జవాబు మీరు వ్రాయలేదు। అందులో మీకేమైనా అసభ్యంగా తోచిందా? చదువు సంస్కారమున్న మీరు అలా అపార్థం చేసుకుంటారనుకోలేదు. మీ అభిప్రాయం యెలాంటిదైనా నే నంగీకరిస్తాను. దయచేసి తెలుపండి.

మీ సంపత్.

క్లుప్తంగావున్న యీ ఉత్తరం వసంతలో సంచలనం రేపింది.

ఇతని నిర్బంధన చాలా విచిత్రంగా వుంది.

అసలీ సమస్యా పరిష్కార మెలా జరుగుతుంది?

ఆలోచనలోవున్న వసంత....

"అలా దిగులుగా వున్నావేం వసంతా? ఏదైనా విచారకరమైన విషయమా" అన్నరేఖ ప్రశ్నతో యీ లోకంలోకి వచ్చింది.

"ఏం లేదు రేఖా! చెప్పుకునే పరిస్థితి కాదునాది. మరొకరు నా పరిస్థితిలో వుంటే ఎగిరి గంతేస్తారేమో" అంటూ వెళ్ళిపోయింది. ఎంత ఆలోచించినా మనస్సుమాత్రం జవాబు వ్రాయడానికి ఒప్పుకోవటంలేదు.

"ముక్కు మొహం తెలియని వ్యక్తితో పరిచయం పెంచుకోడంలో

అర్ధంలేదు" అని మనస్సు నొక్కి చెప్పింటే యీ సారికూడా జవాబు వ్రాసే ప్రయత్నం చెయ్యలేదు.

మనస్సులో భారంగా వుంది.

5

మరునటిరోజు తనకోసం యెవరో వచ్చి రిసెప్షన్ రూములో ఎదురు చూస్తున్నారని ప్యూను చెప్పాడు వసంతకి. బాస్ పర్మిషను తీసుకొని అటు వైపు నడిచింది. ద్వారం దగ్గరసించి చూస్తుండగానే-

బస్సులో ఆనాడు కనపడ్డ వ్యక్తి- అని చెప్పి మెదడు తన పని పూర్తి చేసుకుంది.

ట్రిమ్‌గా వున్నాడు. కాని ముఖం చిన్నబోయింది.

క్రాపుచెదిరి నొక్కులజుత్తు నుదుటి మీద పడింది.

చూపులు కొద్దిగా తీక్షణంగా వున్నాయి.

అసలతను తనకోసం రాలేదేమో అనుకొని వెనుతిరిగినంతలో....

"మిస్ వసంతా! మనిషితో మాట్లాడితేనే మీ పవిత్రత భంగపడుతుందా!" కొంచెం తీవ్రస్థాయిలో వచ్చిన ఆ మాటకి వసంత ఉలిక్కిపడి చూసింది.

"నా లెటర్స్ అందలేదా? లేక అందినా జవాబు వ్రాయ దల్చుకోలేదా" అదే శృతిలో వచ్చినమాట వసంతకి చిరాకు కల్గించింది.

"అయితే మీరా అవి వ్రాసింది!" కాస్త నిర్లక్ష్యంగా అనుమానంగా అడిగింది

"ఏం-నేనంత సాహసిస్తా ననుకోలేదా? చిరునవ్వుతో అడిగాడు.

"నేనేకాదు ఎవ్వరూ అనుకోరు. ఒకటి రెండుసార్లు బస్సులో చూచినంతమాత్రాన ఉత్తర ప్రత్యుత్తరాలు యెలా జరుపుతారు. అందులో మీపేరు సంపత్ అని నాకెలా తెలుస్తుంది. పైగా నన్ను అదమాయిస్తున్నారు-" అని రోషం, కోపం మిళితంచేసి అంది.

"అవును నాదే పొరపాటు. నా పేరేది అని తెలుపలేదు. కాని అసలు యిలాంటి విషయాలపై ఏమాత్రం శ్రద్ధవున్న వారైనా జవాబు వ్రాస్తూ మీఫోటో పంపండి అన్నైనా అంటారు" అంటూ వెంట

"పోనీ మనిషిని చూశాకైనా పరిచయం పెంపొందిస్తారా లేక దానికి కూడా అభ్యంతరమేనా?"

"నా పరిచయంవల్ల మీ కొచ్చే ప్రయోజన మేమిటి? నేనేమీ రచయిత్రిని, నర్తకిని, సినిమా స్టార్‌ని కానే! నన్నెందుకిలా అల్లరిపెడుతున్నారు అంది కాస్త సుక్రోషంగా.

"లేదు వసంతా! మీరు నన్న పార్థం చేసుకుంటున్నారు. నేను చాలా ఆలోచించిన మీదటే యీ నిర్ణయాని

వొచ్చాను. కారణం మరొకటికాదు. భగవంతునిపై ప్రమాణం చేస్తున్నాను.

"అయితే యికమీదట యిలా ఆఫీసుకి రాకండి. నా అభిప్రాయం మీకు తెలియబరుస్తాను. మీరు వెళ్ళండి" అంది.

"చిన్నమాట! నా ఎడ్రసు పాతది కాదు. నే డెప్యుటేషన్ మీద బెంగుళూరు వెళ్తున్నాను. ఒక సంవత్సరం పాటు అక్కడ వుండాల్సొస్తుంది. కనక అక్కడికి వ్రాయండి" అంటూ తన ఎడ్రసిచ్చి వెళ్ళిపోయాడు.

ఆలోచనలతో సతమతమౌతూ యింటికి చేరింది వసంత.

6

ఇంటికి రాగానే నాన్న, అమ్మల సంభాషణ సన్నగా వినిపిస్తోంది.

పిల్లవాడు లక్షణమైన వాడేనట. మా అన్నయ్య వ్రాశాడు. కట్నాలపై కాస్త ఆశ వున్నట్లు తెలుస్తోంది. అది తేల్చుకుని మంచి ముహూర్తం పెట్టుకో వచ్చుట. వాళ్ళు కూడా వివాహానికి తొందరపడుతున్నట్లున్నారు" అంటున్నారు నాన్న.

"మనకందువల్లో వుంటే బాగుణ్ణు" దిగులుగా అంది అమ్మ.

చూచే వాళ్ళకి మనకొక్కర్తే ఆడపిల్ల అన్న విషయం చెప్పితే మన ఆర్థిక స్థితి ఏమౌతుంది కాంతం? అది సుఖాన్నిగా మనకి కావలసిందేముంది.

పదివేలవరకైతే అప్పయినా చేసి యిద్దాము. ఇక ఆ పైన అంటే ... నానుస్తున్న నాన్న మాటలు వింటూ వసంత బిత్తరపోయింది. "పదివేలా" అని.

"పిల్లని చూస్తే మనస్సు మార్చుకుంటాడేమో" అమ్మ ఆశకి నవ్వొచ్చింది.

మరునాడు మధ్యాహ్నం సంతోష్‌కిచ్చినమాట నిలబెట్టుకునేందుకు అతనికి ఉత్తరం మొదలుపెట్టింది.

శ్రీ సంతోష్ గారికి —

నాతో పరిచయం పెంచుకోవడంలో యే ప్రత్యేకతా లేదని మరోసారి చెప్తున్నాను. మనసా ప్రదానం సంగతి మీకు తెలిసిందే. చదువుకున్నంత మాత్రాన యిలాంటి విషయంలో ముందడుగు వేయాలనే నిబంధనలేదు. అందులో నాలాంటి టిమిడ్ క్రీచర్ ఆ పని చెయ్యలేదు. నేను ఎల్లకాలం యిలానే వుండిపోతాను.

నా భవిష్యత్తు నిర్ణయమైపోయాక యిలాంటి జాబులేమైనా కలతలు రేపితే దానికి నేను బలైపోతాను. కనుక దయచేసి నాపై మీ అభిప్రాయం మార్చుకోండి.

అని మళ్ళీ పరీక్షించి పోస్టులో పంపింది.

భారం సగం తగ్గిపోయినట్లు భావించింది.

కానీ మరో రెండు రోజులకే బెంగుళూరు ముద్రతో జాబు వచ్చింది.

డియర్ వసంతా!

నన్నెంత మోసకారిగా జమకట్టారు! నేను మీ దారికి అడ్డువస్తానా? అందుకో మీరెంచి వచ్చిన అమూల్యమైన జాబులు దాచుకుంటానే కాని బయటపెట్టను. నా కలాంటి తక్కువ ఆలోచనలు రావు.

భగవంతుడు నన్నన్ని విధాలా చల్లగా చూశాడు. మా అమ్మ దేవత. మా తండ్రి స్వర్గస్థులైనారు. మా అక్క వివాహితే. నా మాటకి మా యింట గౌరవమే కాని ఎదురులేదు. మీకభ్యంతరం లేకపోతే మన జీవితం ఆనందమౌతుంది. జవాబు కొరకు నిరీక్షిస్తూ వుంటాను.

మీ సంపత్.

వసంతకి భయం వేసింది. ఇదేమిటి ఇలా పరిణమించింది? నాన్నగారికెలా సమాధానమియ్యను?

అందుకే చదువుమీద ఎంత అపనమ్మకం కలుగుతుంది. "పెద్దలు నా శ్రేయస్సుకోరి ఏ పనిచేసినా బాగుంటుంది కాని నాకు నేనుగా ధైర్యం చేయను" అనుకొని అదే వ్రాసింది.

మిస్టర్ సంపత్,

పెద్దలు నిర్ణయించిన దానికి తల వొంచడమే తప్ప నాకింకే ధైర్యమూ లేదు. మీ ఆలోచనలు యిక నాపైకి రానివ్వకండి. మీరెంత వున్నతులైనా నాలాటి వారిని ఎరగా తీసుకోవడం మంచిదికాదు.

క్షమించండి,

వసంత.

పరిస్థితి ఎటు జారుతోందో తెలియడంలేదు వసంతకి. వద్దనుకుంటూనే రెండుత్తరాలు వ్రాసింది. ఇలా భయపడుతుండగా

నాన్నగారు చల్లగా అసలు కబురు చెప్పారు.

పెళ్ళి చూపుల యేర్పాటు గురించి.

7

ఆరోజు వసంత సెలవు పెట్టింది

పెళ్ళిచూపు లేర్పాటయ్యాయి.

"రా! వసంతా! కూర్చో" అన్నారు నాన్న గారు.

తలవంచుకొని వచ్చి కూర్చుంది.

వాళ్ళడిగిన ప్రశ్నలకి సమాధానమిచ్చింది,

లోపలికి వచ్చేముందు వరుణ్ణి చూసింది.

మనస్సు సమాధాన పరుచుకొని వచ్చేసింది.

తరువాత తాంబూలాలు పుచ్చుకుంటామని ఏ విషయం వ్రాస్తామని అన్నారు పెళ్ళివారు.

"వసంత అదృష్టవంతురాలు" అన్నారు ఇరుగుపొరుగు.

మర్నాడు వసంత ఆఫీసు కెళ్ళగానే ఒక కవరు తనకోసం యెదురు చూస్తోంది. విప్పి చూసింది.

డియర్ వసంతా!

ఎంత కుశలంగా ముగించావు నీ ఉత్తరాన్ని. నిన్నేమి తప్పు చెయ్యమన లేదే? ఎందుకలా అపార్థం చేసు కున్నావు? నీ అభిప్రాయం తెలుసు కొని మీ పెద్దలతో సంప్రదిద్దామను కున్నాను.

మగవాడు- అడిగి చేసుకోవడ మేమిటి అన్న భావం నాకు లేదు. నాకు కావలసింది నువ్వు.

ఇక్కడి వాతావరణ మెంత ఆహ్లాద కరంగా వుందంటే నువ్వు ప్రక్క నుంటే స్వర్గంలో విహరించే వాళ్ళ మేమో!!

జవాబు వ్రాయి.

నీ సంపత్.

ఏకవచన ప్రయోగం అతనిలోని ఆశను తెలుపుతోంది.

పరిస్థితి విషమింపక ముందే తన విషయం తెలపాలి.

ఆశ చిగురింపజేసి తోసేయడం ఎందుకు?

మొదట్లోనే యీ ఆశా లతని తుంచి వేయాలి.

ఇలా నిశ్చయించుకుని లెటర్ పాడ్ తీసుకుంది చేతిలోకి.

మిష్టర్ సంపత్,

మిమ్మల్ని నిరాశపరుస్తున్నందుకు మన్నించాలి. నా వివాహం నిర్ణయమై పోయింది. వచ్చే నెలలో జరిగి పోవచ్చు. శుభలేఖ పంపుతాను తప్పక రండి, మీ ఆశీస్సు లందుకోవాలని కోరుతూ

వసంత.

వసంత మనస్సు బాధపడింది.

దీన వదనంతో వున్న అతనిని వూహించలేకపోయింది. కాని తను అశక్తురాలు. అలా అని

మనస్సు సరిపెట్టుకుంది.

ప్రక్కనే వున్న నిర్మల, విమల, రేఖా ఒక్కసారి పక్కుమన్నారు.

"ఎన్నాళ్ళు దాస్తావోయ్" విమల అంది.

"పెళ్ళి రహస్యంగా చేసుకుంటే వూరుకోము-" యిది నిర్మల మాట.

"అసలు సంగతి చెప్పు!" అంది రేఖ.

"మీకు నా పరిస్థితి అర్థం కాదులే. అయినా మీరు లేందే నా పెళ్ళి జరగదుగా" అని హామీ యిస్తూ నవ్వింది.

కాని ఆ నవ్వు పేలవంగా వుండడం వాళ్ళు గమనించారు.



8

పదివేల కట్నంతో పెళ్ళి నిశ్చయమైంది. ముహూర్తం నిర్ణయించడంతో పెళ్ళి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అనారోగ్యంగావున్న అమ్మ ఓపికతెచ్చుకొని పన్లు చేస్తోంది.

తమ్ముళ్ళ పరీక్షలై పోయాయి కనుక వాళ్ళూ గంతులేస్తున్నారు.

నాన్నగారు హడావిడిపడుతున్నారు.

బడలికంతా మొహంమీదే కనిపిస్తోంది.

ఆందోళనా పూరితమైన ఆ చూపులలోకూడా యేదో తృప్తి ద్యోతకమవుతోంది.

ఇవన్నీ చూస్తూ వసంత నిట్టూర్చింది.

తన కిష్టంలేని పనులెన్ని జరిగినా సహిస్తోంది. ముఖ్యంగా కట్నం విషయం.

పదివేల కట్నం అడగడం యెంత అమానుషత్వం, అదికాక పెళ్ళి ఖర్చు.

స్నేహం పేరిట యెంత అన్యాయం చేస్తున్నారు.

స్నేహం బలపడడానికి డబ్బు కావాలా? అని మామగారి నడిగే ధైర్యం తనకెందుకు లేదు

అయినా వరుడెలా వూరుకున్నాడు?

అతని ఆశయాలు అలాంటివేనా?

అదే నిజమైతే తనేం సుఖపడగలదు.

నాన్న ఒప్పుకోకుండా ఉండవలసింది.

తననింత ప్రేమించిన సంపత్‌ని నిరాకరించి, తల్లిదండ్రుల నప్పుల పాలుచేస్తే తనకేం లాభం ?

వాళ్ళ ఉసురు ఎప్పటికైనా తనకి తగుల్తుందేమో ? ఇలాంటి ఆలోచనల మధ్య-

"సుహేమ ఇ రోజులలో తను శ్రీమతి కాబోతోంది" అన్న వచ్చి నిజం నిలబడింది.

ఇంతలో పోస్టుమాన్ కవరొకటి లోపలికి విసిరి వెళ్ళిపోయాడు. తీసి జాగ్రత్త చేశామని వెళ్ళి తనపేరే వుండడం చూసి తెరిచింది.

వసంతా !

ఎంతటి శుభవార్త నా కందజేశావు? నిన్ను నవవధువుగా వూహించి ఆ ఆనందం దాచుకోలేకపోతున్నాను. అంతటి అదృష్టవంతు డెవరు ?

నీ పరిచయం చిరకాలం నా మదిలో మధురస్మృతిగా నిలిచిపోతుంది.

నీ వంటి యువతులు సహజంగా భయం కలిగివుంటారు. దానితోబాటు యువకులు మోసగించటం చూస్తూనే వున్నాము. మన సంప్రదాయానికి ఎదురు తిరిగే వారికి సంఘంలో నిజంగానే సానుభూతిలేదు.

కాని, అందరినీ మీరు మోసకులుగా జమకట్ట కూడదు.

బహుశః యిదే నా చివరి జాబు కావచ్చు. మీ శుభలేఖ అందిన వెంటనే సెలవుపెట్టి వస్తాను.

ఆశీస్సులతో

సంపత్.

రెండు కన్నీటిచుక్కలు ఉత్తరం మీద రాలాయి. అంతటి మహోన్నతుని ప్రేమను తిరస్కరించిన తన జీవితం యెలా సాగుతుందో ?

సదా అతనికి శుభం కలగజేయమని భగవంతుని మనసారా ప్రార్థించింది.

ఇంతలో నాన్నగారు అమ్మతో మాట్లాడడం వినిపించింది.

"భగవంతుడు యేం వ్రాసిపెట్టాడో కాంతం ! ఎంత తిరిగినా డబ్బు సర్దుబాటు కావడంలేదు. పెద్దవారితోమాట. అది నిలవకపోతే ప్రమాదం. ఏం చెయ్యను ?"

"ఆయన మీకు తెలిసినవారే కదా ! అందులో మీ అన్నయ్యనుకూడా కాస్త చెప్పమనండి, కాస్త ముందు వెనకైనా - ఎలాగైనా సర్దుతామని -"

"డబ్బు విషయంలో స్వవారే గట్టిగా అంటారే ఇక వ యువాళ్ళు రాజీపడతారా ? ...." నిస్పృహగా అంటున్న నాన్న మాటలు ఆ పైన

వినిపించలేమన్నంతకి, దుఃఖంతో నిండిపోయింది మనస్సు.

9

పెళ్ళి వాయిద్యాలు సన్నగా మ్రోగు తున్నాయి.

గౌరీపూజ చేస్తున్న వసంతని పెళ్ళి పీటలమీదకి తీసుకువచ్చారు.

పురోహితుడు గ్రుక్క తిప్పుకో కుండా మంత్రాలు చదువుతున్నాడు.

ముహూర్తం దాటిపోతుందనేమో.

స్నేహితులు హాస్యం మొదలు పెట్టారు.

"సూ! భలే ఛాన్సు కొట్టేశావే! అందమైన మొగుడే వచ్చాడేవ్! మమ్మల్ని పరిచయం చెయ్యవే. మేమేమి యెతుకు పోములే. హనీమూన్ ఎక్కడికి వేసుకున్నారే?" వారి మాటల కంఠధ్వానం కలిగిస్తూ

రాఘవేంద్రరావుగారి పెద్ద కేకలు వినిపించాయి.

"బాగుంది వరస! ముష్టి ఐదువేలు చేతిలోపెట్టి పెళ్ళి కానిమ్మనడానికి సిగ్గులేదటయ్యా? ఇప్పుడే యివ్వలేని వాళ్లు తరవాతిస్తారని నమ్మకమేమిటి? అయినా తాహతులేని వారు యింత వరకూ యెందుకు రానిచ్చారు? నాదే బుద్ధి తక్కువ. అసలు కయ్యానికీ వియ్యానికి సమ ఉజ్జీ వుంటాలండారు. ఆ సంగతి నే నెందుకో విస్మరించాను.

రేపటినించి అప్పుల వాళ్ళని తిప్పించుకున్నట్లు తిప్పించుకునే వాడివి యింకా నయం" అంటూ కొడుకు వేస్త చూసి

"లేవరా! ఇంకా కూర్చున్నావేం. స్నేహితం పేరుతో మంచి మోసం చేసారు" అన్నారు.

గంగిరెద్దులా వరుడులేచి వెళ్ళబో తుండగా!

నాన్నగారు కన్నీళ్ళతో.

"బావగారూ! సమయానికి పైకం అందలేదు. వివాహమైన వెంటనే యిచ్చేస్తాను. అందరి ముందు యింత అవమానం జరిగిన మీదట నా బిడ్డ జీవితాంతం కన్యగా వుండి పోతుంది. దాని మొహం చూసైనా యీ శుభ కార్యం జరపండి. తలతాకట్టు పెట్టయినా మీ సొమ్ము చెల్లిస్తాను" అతనిది అరణ్య రోదనమే అయింది.

"అన్నయ్యా!" అని ప్రార్థేయ పూర్వకంగా అన్నగారివైపు చూసి "నువ్వుకాస్త చెప్పరా" అన్నారు.

"తప్పు మనలో వుంచుకొని ఆయన నడగమంటావేం? డబ్బు చేతిలో లేనిదే ముహూర్త మెందుకు పెట్టావు?" తననే గదమాయిస్తున్న అన్నగారిని, వెళ్ళిపోతున్న పెళ్ళి బృందాన్ని చూస్తే ఆయనకి నోట మాట రాలేదు.

పరిస్థితి అర్థమైన బంధువులంతా తలోక మాటా విసురుతున్నారు.

"మీకభ్యంతరం లేకపోతే యిదే ముహూర్తానికి పెళ్ళి జరిపించవచ్చు." నిలువెత్తు మనిషిమాట విని వసంత నాన్నగారు ఆతనివైపు చూశారు.

"ఇంకా నాకు ఆశ కలిపిస్తావేం నాయనా! మా వంశ గౌరవం మంట గలిసింది ..." ఆవేదనగా అంటున్న ఆయన మాటలకు

"నే నామెను వివాహం చేసుకుంటాను. సాంప్రదాయంలో మీకేమీ తీసిపోను" అంటూ తన గురించంతా చెప్పుకున్నాడు.

"ఇది నిజమా ?" అని చూస్తున్న ఆయన

"అయితే కానియ్యి బాబు! ముహూర్తం వేళ మించిపోతోంది" అంటున్న పురోహితుని మాటలతో చలనంవచ్చిలేచారు! వసంత పూర్తిగా అయోమయంలో పడిపోయింది.

ముందున్న నరుడు లేచిపోవడంతో

ఉదరాంతకి

చంటి పిల్లల సమస్త అనాసలు లివర్ అండ్ స్ప్లీన్ మున్న వ్యాధులు నివారించి ఆరోగ్యవంతులుగా చేయును.

అమృత సంజీవిని మాత్రలు

గర్భిణీ స్త్రీలకు కలుగు సమస్త వ్యాధులు పోగొట్టి తల్లికి, గర్భస్థ శిశువునకు బలముకలిగించి సుఖ ప్రసవము సత్సంతానము కలుగజేయును.

శ్రీ భుజంగ రాజవైద్యశాల

ప్రొప్రయిటర్స్ : ''భిషక్ శిరోమణి'' పొన్నాడ పేరయ్య అండ్ సన్స్

తాళ్ళరేవు ; తూర్పు గోదావరి జిల్లా.

మతి కోల్పోయింది. అంతలో యితనెవరో తనని చేసుకుంటానంటున్నాడు అని ఆలోచిస్తున్న తనతో...

"వసూ! బస్సులో నిన్ను చూసిన తనే" అంటున్న వనజ మాటలతో యీ లోకంలోకి వచ్చింది.

ఎదురుగా సంపత్

మంత్రాలహోరులో సంపత్ తనకి కట్టిన రెండు క్రొత్త సూత్రాలపై వసంత వద్దనుకున్నా రెండు కన్నీటి చుక్కలు రాలాయి.

"తప్పమ్మా! ఇంతటి మహోన్నతుని అర్ధాంగివైన నీకు కన్నీరెందుకు? ఇంత సహృదయం అందరికీ వుంటే అసలు దుఃఖమే వుండదేమో యీ ప్రపంచంలో" పురోహితుడన్నాడు.

"నాదే ముందండి! అంతా ఆ పరమాత్ముని లీల అంటూ అర్ధవంతంగా వసంతవైపు చూశాడు. వసంత నిజంగా సిగ్గుల రాణైంది.

ఇక ఆ రాత్రి

10

వసంత ఆలోచనలతో సతమతమౌతోంది.

గృహిణి కాబోతున్న ప్రతి స్త్రీకి యిన్ని ఆలోచనలుంటాయా? తలలో జాజుల సౌరభం, గదిలో అగరొత్తుల గుబాళింపు, కిటికీలోంచొస్తున్న పిల్ల వాయువు వొకదానితో వొకటి పెనవేసుకుపోతున్నాయి.

కిటికీవద్ద నిలబడ్డ ఆమె చూపు, దూరాన భూమ్యాకాశాలు యేకమవుతున్నచోట నిలిచింది.

ఇంతలో క్రొత్త రకమైన వాసన వసంత నాసిక పసికట్టగలిగింది.

అది సంపత్ కొత్తల్పీకి వ్రాసిన సెంటు అత్తరుల వాసనల సమ్మేళనం.

కోటి కోయిలలు వసంత మనస్సులో కూ అని కూశాయి. సంపత్ స్పర్శతో క్రొత్త ప్రపంచంలోకి వెళ్ళిన వసంత మనస్సుని, ఆమె ఆత్మ "ఛీ! యింత వుద్రేకమేమిటి" అని కసిరింది. నీకేం తెలుసు నా సంపత్ ఔన్నత్యం" అని తన పనిని సమర్ధించుకుంది వసంత మనస్సు.

"ఏమిటి వసూ! ఆలోచన. ఉత్తరాలలో కూడ నన్నింత దూరంలో నిలబెట్టావు. దగ్గరయ్యాక మౌనంతో కడుపు నింపుతావా?"

అతని మాటలకు వులిక్కిపడింది.

★ అయితే మేరీ నిన్ను పెళ్ళి చేసుకోనందా? మీ ధనవంతుడైన మావయ్య గురించి చెప్పలేక పోయావా?

చెప్పాను. అందుకే ఇప్పుడు ఆమె నాకు "అత్తయ్య" అయింది.

"కాదు ఏం మాట్లాడాలో తెలియడంలేదు. నా జీవితం ... యిలాంటి మలుపు తిరుగుతుందనుకోలేదు...." ఇక సాగలేదుమాట. ఆ తడబాటును నిగ్రహించుకోలేక ఆగిపోయింది ..

అతని ముఖంలోకి చూస్తే తన కన్నీళ్ళు బయట పడ్తాయని తల వంచేసింది.

ఎదుటి వ్యక్తి తెలిసి తక్కువగా వాడుకోవడం పొరపాటు.

అతనాగ్రహించలేనిది ?

"ఎందుకీ కన్నీరు ? కథ సుఖాంతమేగా ! భగవంతుడు మంచివాళ్ళకి అన్యాయం చెయ్యడని తెలీదూ. ఇంత సున్నితమైన మనస్సుని అర్థం చేసుకునే జ్ఞానం నాకు ప్రసాదించిన దైవం నిన్ను నాకు దూరం చేస్తాడని నేననుకోలేను. నీ భయం నువ్వు వ్యక్తం చేసినా నేను భయపడలేదు. నాకు నాలో నమ్మక మున్నంత అనవసరపు టాలోచనలను రానీయను." దృఢంగా మాట్లాడుతున్న అతనివైపు అభిమానంగా చూసింది.

అంతలో కోపంగా

"అసలీ బుద్ధులేమిటీ అంట :" ఆడపిల్లను చాటుగా పరిశీలించటం, స్టయిలుగా నవ్వడం, లెటర్సు రాయడం. ఆపైన ఆదర్శమంటూ అందరి అభిమానం చూరగొనడానికి చేసినట్లు నటించి తన స్వార్థం చూసుకొని వివాహం చేసుకోవడం ఏమిటీఅంట!" ఎంత కోపం నటిద్దామన్నా తెలిసిపోతోంది.

"రాణీగారి అలక మాకలవాటే నే నివేవీ చెయ్యకపోతే తెలుసుకొచ్చేది అమ్మాయిగారి పని." భయంగా చూసిన వసంతని చేతుల్లోకి తీసుకున్నాడు. వారి ప్రథమ సమాగమం మధుర స్మృతిగా మిగిలిపోయింది.

•••



స్టాకిస్టు : సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, రాంగోపాల్ వీధి, విజయవాడ-1